షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 2 సంచిక : 126 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 20 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 126 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 20 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-





## సునీతకు సెల్యూట్

ఇప్పటివరకూ ఆమె 608 రోజులు అంతరిక్షంలో గడిపి ఘనత సాధించారు

సునీతా విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామం

సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర

ాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల..

వ్యోమగాములపై సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్..

**అమరావతి**

నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బారీ విల్మోర్ సురక్షితంగా భూమికి తిరిగి రావడంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి 286 రోజుల తర్వాత ఎట్టకేలకు వారిద్దరూ పుడమిపైకి తిరిగి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. సునీతా, విల్మోర్ ప్రయాణం ఆదర్శప్రాయమైన మానవ సంకల్పం, జట్టు కృషిని చూపిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. వారిద్దరూ తిరిగొచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. వ్యోమగాముల బలం, పట్టుదలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. - మిగతా3లో



## భూమి మిమ్మల్ని మిస్ అయ్యింది

- ఇది సహనం, ధైర్యం, అపరిమిత మానవ స్ఫూర్తికి పరీక్ష
- వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్య సరిహద్దులను అధిగమించడం
- సునీతా విలియమ్స్ ఒక ట్రైల్‌బ్లేజర్(ఆవిష్కర్త)..
- తన కెరీర్ మొత్తంలో ఈ స్ఫూర్తిని ప్రదర్శించిన ఐకాన్.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్

విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం నిధుల మంజూరు

కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక

ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం కేంద్రం బుధవారం నిధులు మంజూరు చేసింది. ఈ రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ ప్లాన్ గడువు ఐదేళ్లు దాటి పోయింది. ఈ నేపథ్యంలో తిరిగి మరోసారి ఈ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం కోరింది. కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎంపిక చేసింది. ఈ రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూప కల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థను ఎంపిక చేసింది. విశాఖపట్నంలో రూ. 84.47 లక్షలు, - మిగతా3లో



## భీమ్-యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు

- యూపీఐ లావాదేవీలపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం!
- భారత్‌లో యూపీఐ లావాదేవీలు 210 లక్షల కోట్లకు చేరాయి.
- ప్రతి రెండు వేల రూపాయల లోపు లావాదేవీలకు 0.15శాతం ఇన్సెంటివ్ అందించనుంది
- దీంతో పాటు చిరు వ్యాపారుల్ని ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ నిర్ణయం

# లోకేశ్‌కు పార్టీలో భారీ ఇమేజ్

- క్యాడర్‌కు ఆశాజనకంగా మంత్రి నారా లోకేశ్
- లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్‌కు దగ్గరయ్యారు
- వీలయినంత త్వరగానే క్యాడర్‌ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని
- మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది.



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఇప్పుడు క్యాడర్ కు ఆశాజనకంగా ఉన్నారు. లోకేశ్ తోనే సాధ్యమవతుందని క్యాడర్ బలంగా నమ్ముతుంది. చంద్రబాబు నాయుడు చట్టాలు, చట్టుబండలంటూ కాలయాపన చేస్తారని, లోకేశ్ మాత్రం గత వైసీపీ ప్రభుత్వంలో తమపై జరిగిన కక్ష సాధింపు చర్యలకు దిగిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలంటే నారా లోకేశ్ వల్లనే సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్ కు దగ్గరయ్యారని, వారి మనోభావాలను తెలుసుకుని వీలయినంత త్వరగానే క్యాడర్ ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని చెబుతున్నారు. టీడీపీ సోషల్ మీడియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజధాని పనులను గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో - మిగతా3లో



## ఎవరికి నచ్చినా నచ్చకపోయినా టారిఫ్‌ల విధింపు వాస్తవమే

- శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి
- నిజానికి గత దశాబ్దాన్ని గమనించినట్లయితే.. గొప్ప ఆయుధీకరణను చూశాం
- ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం
- ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం.
- దశాబ్దం క్రితంతో పోలిస్తే నేడు అంతర్జాతీయ సంబంధాల్లో నియంత్రిత్వ ధోరణి తగ్గిందనే భావిస్తున్నాం
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు



## ఆ డేటా రాష్ట్రాల పరిధిలో ఉంటుంది

- పదవీ విరమణ వయసును మార్చే ప్రతిపాదనలు ఏమీ లేవు
- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మాత్రమే సూచిస్తుంది
- పదవీ విరమణ వయసును పెంచనున్నారని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసు మార్పుపై లోక్‌సభలో కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి..!

## మర్రి రాజశేఖర్‌కు బుజ్జగింపులు!

చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజినీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం

రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్న మర్రి

వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు.

వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు సమాచారం



**అమరావతి**

వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. కాసేపటి క్రితమే శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరిం చుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ - మిగతా3లో

# మర్రి రాజశేఖర్‌కు బుజ్జగింపులు!

-మొదటిపేజీ తరువాయి

కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాగా.. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి చైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ



వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు తెలుస్తోంది. నెక్స్ట్ ఎవరంటూ మండలి లాబీలో విస్తృత చర్చనడుస్తోంది.

**త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ: మర్రి**

శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా చైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు.

**ఎమ్మెల్సీల ఒత్తిడి...**

ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. చైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను చైర్మన్ ఆమోదించలేదు. దీంతో ఈరోజు టీ బ్రేక్‌లో చైర్మన్‌ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్సీలు తమ రాజీనామాను ఆమోదించాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# వెంటాడుతున్న పాపాలు



**తిరుపతి :** సరిగ్గా రెండేళ్ల క్రితం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. ఆరోజే వైసీపీ ఓటమి ఖరారయింది. 2022 జులై లేదా ఆగస్టు నెలలో నలుగురైదు గురితో ఒక కీలక మీటింగ్ .. నాకు సన్నిహితుడైన ఒక అన్న నువ్వు కచ్చితంగా రావాలి అని తీసుకెళ్లాడు.. 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద చర్చ నడిచింది.. అధికారపార్టీ పరిస్థితి బాగాలేదు అని అందరి అభిప్రాయం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురు దెబ్బ తగులుతుందని తేల్చి చెప్పారు.. ఆ కీలక నేత మాత్రం సర్లే చూద్దాం అంటూనే అయినా ఏమవుతుందిలే అనేశారు. ఈ మీటింగ్ జరిగిన రెండు నెలల తరువాత ఊహించని అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలోకి వచ్చారు..పశ్చిమ రాయలసీమ మరియు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇద్దరూ నాకు సన్నిహితులే. రాజధాని పనులను సొంత ప్లానింగ్ తోనే... మరోవైపు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారం మీద మంచి రిపోర్ట్ అందుతుంది.. మంచి ప్లానింగ్ ,ఓట్ల ఎన్ రోల్ మెంట్ , ప్రతి మండల కేంద్రంలో ఆయన టీమ్ తరుపున మీటింగులు పెట్టడం .. పని బాగుంది.. ఎక్కడ కూడా టీడీపీ పెద్ద స్థాయి నాయకుల మీద ఆధారపడకుండా ఆయన టీమ్ పనిచేసుకుంటూ వెళ్తుంది.. గెలుపుకు ఏమి చేయాలో అది చేస్తున్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో వ్యక్తిగత పరిచయం లేదు కానీ ఆయన క్లాస్ మేట్స్ ,మిత్రులు చాలా మంది నాకు ఫ్రెండ్స్ .. మా శంకరన్న ,బి టెక్ రవి & భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి క్లాస్ మేట్స్ .. సో రాంగోపాల్ రెడ్డి గురించి బాగా తెలుసు మరో వైపు తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చిన్నప్పుడు అంటే తాను చదివేటప్పుడు తెలుసు.. వాళ్ళ మేనబావ నాకు ఇంటర్లో క్లాస్ మేట్.. శ్రీకాంత్ తండ్రి ఈనాడు రామయ్య గురించి కూడా అప్పటి నుంచే తెలుసు.. ఈనాడు రామయ్య దగ్గుబాటి చంద్రబాబు వర్గాల వైరం మధ్య నలిగిపోయి ఏ పదవి పొందలేకపోయారు కానీ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి.. మా మార్కాపురం కూడా తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కిందికే వస్తుంది.. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా కుటుంబం కీలకంగా పనిచేస్తుంది.. మొదటి ఎమ్మెల్సీ (2007)విఠపు బాలసుబ్రహ్మణ్యం మా తండ్రి కాలేజ్ మేట్స్. 2023 జనవరి వచ్చింది.. అధికార వైసీపీ అభ్యర్థుల ప్రచారం ఎవరికీ అర్థం కాలేదు.. ఒక నియోజకవర్గం పోవటం స్థానిక ఎమ్మెల్యేతో కలసి వంద రెండు వందల మందితో మీటింగ్ పెట్టటం జగన్ కోసం ఓటు వేయండని అడగటం.. ఒక టీమ్ కానీ వార్ రూమ్ కానీ లేకుండా ప్రచారం జరిగింది.. టీడీపీ అభ్యర్థుల గెలుపు జనవరికే నిర్ధారణ అయ్యింది.. అనుకున్నట్లే సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే రోజు. 18 మార్చి 2023న కౌంటింగ్ జరిగింది ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ మూడు వైసీపీ ఓడిపోయింది. విద్యా శాఖలో ఒక కీలక అధికారి ప్లానింగ్ వలన టీచర్స్ ఎమ్మెల్సీ లు రెండు వైసీపీ గెలిచింది.సరే.. ఎందుకు ఓడిపోయాం అని అంతర్మధనం జరిగిందా అంటే నాకు తెలిసి లేదు... మా ఓటర్లు వేరే ఉన్నారు అని సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందు అన్నారు.. అది సజ్జల గారి నిజమైన అభిప్రాయం కాకపోవచ్చు.. మీడియాకు ఏదో ఒక సమాధానం చెప్పాలి కాబట్టి ఆమాట అన్నారనిపించింది.. అప్పటి నుంచే పునాదులు... 2023 జనవరి నుంచే వైసీపీ ఓటమికి పునాదులు పడ్డాయి.. అప్పటి నుంచి టీడీపీ ప్రతి స్టెప్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు వైపే పడింది.. వైసీపీ 2023 జనవరిలో మేలుకొని ఉంటే గెలిచినా గెలవకున్నా ఇంత ఘోరమైన ఓటమి పాలయ్యేది కాదు .మొన్న మార్చి రెండో తేదీన టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారిని ఒక పెళ్ళిలో కలిసి మాట్లాడాను.. నాలుగో తారీఖున కౌంటింగ్ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మీద ఆయన అభిప్రాయం అడిగాను .. గుంటూరు-కృష్ణా & గోదావరి గ్రాడ్యుయేట్ గెలుస్తాం, ఉత్తరాంధ్ర టీచర్స్ ఓడిపోతాం అని చెప్పారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికకు, కంచర్ల శ్రీకాంత్ గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంచార్జులుగా పనిచేశారు.. ఉత్తరాంధ్ర టీచర్స్ లో అభ్యర్థి వీరి మాట వినలేదు.. అందుకే ఓడిపోతాం అని ఆయన అంచనా.. ఆయన అంచనాలు నిజమయ్యాయి.. పోలింగ్ రోజున... గుంటూరు-కృష్ణ పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణ్ రావు నాకు ,మా అన్నకు చాలా కాలంగా పరిచయం.. ప్రతి ఎన్నికకు ఆయనకు మేము చేయగల మద్దతు ఇస్తాం.. మొన్న కూడా ఫిబ్రవరి పదిహేనున కలిశాను .. టీడీపీ బలాన్ని తట్టుకోగలమా అనే అనుమానం అందరిలో ఉంది. అనుకున్నట్లే పోలింగ్ రోజు అధికారపార్టీ బలాన్ని చూపించింది.. సార్ ఓడిపోయిన రెండుసార్లు టీడీపీ అభ్యర్థి మీదనే కావటం విశేషం. ఉత్తరాంధ్ర టీచర్స్ ఓటమి ప్రభుత్వానికి టీచర్లు కర్రు కాల్చి వాత పెట్టారు అని నాటి ప్రతిపక్షం విమర్శించింది. ఈ మూడు అంటే టీడీపీ గెలిచిన రెండు గ్రాడ్యుయేట్ , ఓడిపోయిన టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వం మీద ప్రజా అభిప్రాయంగా చూడవలసిన అవసరం లేదు. సమర్థులైన నాయకులు.. ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉంది కాబట్టి గెలిచారనో ప్రభుత్వ పనితీరు బాగాలేదు అందుకే టీచర్స్ ఓడించారనో భావించవలసిన అవసరం లేదు..ఆ స్థాయి అభిప్రాయలు గ్రౌండ్లో ఇంకా ఏర్పడలేదు. టీడీపీ ఎన్నికలను ఎంత సీరియస్ గా తీసుకుంటుంది & ఏ స్థాయిలో ఎన్నికలు చేయగలదో ఈ ఫలితాలు చెబుతాయి.భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి & కంచర్ల శ్రీకాంత్ రూపంలో మాత్రం టీడీపీకి ఎన్నికలు చేయగలిగిన ఇద్దరు సమర్థమైన నాయకులు దొరికారు ... పూర్వ ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ మూడేళ్ళ నుంచీ కుప్పంలోనే కాపురం ఉంటూ చంద్రబాబు గారి ఎన్నిక కోసం పనిచేశారు.. ఇప్పుడు కూడా అక్కడే ఉంటున్నారు.

# వైసీపీ నేతల మెడకు లిక్కర్ స్కాం

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఎత్తుగడలతో పాటు ప్రత్యర్థులపై పై చేయి సాధించే క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్ని అమాంతం పెంచేసింది.సంపూర్ణ మద్య నిషేధంలో భాగమంటూ మద్యం విక్రయాలపై రకరకాల ప్రయోగాలు చేశారు. 2019 చివరిలో కొత్త లిక్కర్ పాలసీని వైసీపీ ప్రవేశపెట్టింది. మద్యం దుకాణాల స్థానంలో ప్రభుత్వమే మద్యం విక్రయించేలా వైన్ షాపుల్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఖజానాకు వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. అదే సమయంలో మద్యం బ్రాండ్లపై తీవ్ర విమర?శలు వచ్చాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఏపీలో మద్యం ధరల్ని పెంచేశారు. 2019 మే నెలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా అధికం కావడం, నాటుసారా వినియోగం పెరగడంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలతో సమానం చేశారు.ధరల్ని కొంత మేర తగ్గించిన మద్యం బ్రాండ్ల మతలబు మాత్రం ఐదేళ్ల పాటు సాగింది. జనం కోరుకునే బ్రాండ్లను కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే బ్రాండ్లను మాత్రమే కొనాల్సిన పరిస్థితి కల్పించారు. బ్రాండ్లతో సంబంధం లేకుండా రూ.150 నుంచి ధరల్ని ఖరారు చేసి మద్యాన్ని విక్రయించారు. దీంతో నాణ్యత లేని మద్యాన్ని కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందనే అక్రోశం ప్రజల్లో పెరిగింది. ఊరు పేరు లేని బ్రాండ్లను ఊరురా విక్రయించడంలో ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది.ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు రాజ్ కసిరెడ్డి కనుసన్నల్లో ఈ కొనుగోళ్ల తతంగం నడిచింది. మద్యం విక్రయాలను కేవలం నగదును మాత్రమే అనుమతించడం ద్వారా ఎప్పటికప్పుడు ముడుపులు నేరుగా ప్రభుత్వ పెద్దలకు చేరి ఉంటాయని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ఏపీబేవరేజీస్ కార్పొరేషన్ ఉద్యోగులను విచారించడంతో లిక్కర్ ఇండెంట్ల గుట్టు మాత్రం వీడింది. ఏ రోజు ఏ దుకాణానికి ఏ బ్రాండ్లు వెళ్లాలో కూడా ప్రభుత్వంలో కీలక వ్యక్తులే నిర్ణయించే వారు.మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో రూ.3వేల కోట్ల రుపాయల అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ముడుపులన్నీ చివరిగా ఓ చోటకు చేరినట్టు సాక్ష్యాధారాలు లభించాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు, ఎంపీ మిథున్ రెడ్డి వరకు చేరాయి. వైసీపీలో కీలకంగా ఉన్న నాయకుల్లో మిథున్ రెడ్డి కూడా ఒకరు. మరోవైపు మద్యం కొనుగోళ్లు, అక్రమాల వ్యవహారంలో వైసీపీ అగ్రనేతలపై కూడా చర్యలు ఉంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. మద్యం ప్రయోజనాలన్ని అంతిమంగా ఒకే చోటుకు చేరాయని దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి.ఇటీవల కాకినాడ సీ పోర్టు వ్యవహ?రంలో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా లిక్కర్ సిండికేట్ల అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. సాయిరెడ్డి గుట్టు విప్పితే వైసీపీ పెద్దలు చిక్కుల్లో పెడతారని ప్రచారం ఉంది.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

విజయవాడలో రూ. 81.68 లక్షలతో ప్లాన్‌ను సంస్థ రూపొందించనుంది. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం నిధులు మంజూరు చేసింది.

## సునీతకు సెల్యూట్

-మొదటిపేజీ తరువాయి

సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. మరోవైపు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ బృందానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభినందనలు తెలిపింది.

సునీతా విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామమని శాసనసభ స్పీకర్ అన్నయ్యపాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్రని, ఇప్పటివరకూ ఆమె 608 రోజులు అంతరిక్షంలో గడిపి ఘనత సాధించారని చెప్పుకొచ్చారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల.. క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని కొనియాడారు.

## లోకేశ్‌కు పార్టీలో భారీ ఇమేజ్



-మొదటిపేజీ తరువాయి

అనేక మంది కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. ఊళ్లను వదిలి పారిపోయారు. అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు. జైళ్లకు వెళ్లి వచ్చారు. యువగళం పాదయాత్రలోనూ, తర్వాత ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ లోకేశ్ బదులుకు బదులు తీర్చుకుంటానని హెచ్చరించారు. వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బుక్ తయారవతుందని, అందులో జాబితా ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ క్యాడర్ ను పోలింగ్ కేంద్రాల వైపునకు వేగంగా నడపగలిగారు. లోకేశ్ వల్ల సాధ్యమవుతుందని క్యాడర్ కూడా నమ్మింది. చంద్రబాబు ఊరుకున్నప్పటికీ లోకేశ్ ఊరుకోరని, తమను వేధించేవారిని వరసగా జైలుకు పంపేందుకు నారా లోకేశ్ వెనుకాడరని క్యాడర్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.చంద్రబాబు నాయుడు ఒకింత ఆలోచన చేస్తారు. రాజకీయంగానే కాకుండా ఆయన ప్రతీకారం వంటి వాటికంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. చంద్రబాబు నాయుడును కూడా గత ప్రభుత్వం వదల్లేదని, అలాంటి వారిని కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా చంద్రబాబుకు యాంటీగా పోస్టులు పెడుతున్నారు. అదే లోకేశ్ విషయానికి వచ్చే సరికి లోకేశ్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారంటూ నమ్ముతున్నారు. అందుకే క్యాడర్ లో రోజురోజుకూ లోకేశ్ కు ఇమేజ్ మరింత పెరుగుతుంది. చంద్రబాబుకు కూడా కావల్సింది అదే కావడంతో టీడీపీ క్యాడర్ లో మరింత ఉత్సాహం కనపడుతుంది.

## మంత్రి పదవికి ఇంకా టైముంది

**విజయవాడ :** నాగబాబుకు మంత్రి పదవి ఎప్పుడు? ఉగాదికి ఇస్తారా? లేకుంటే జూన్ లో పదవి ఇస్తారా? లేకుంటే మంత్రివర్గ విస్తరణ సమయంలో పదవి కేటాయిస్తారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు కొద్ది నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నాగబాబు ఏ సభలోను సభ్యుడు కారు. అందుకే ముందుగా ఎమ్మెల్సీ ని చేసి.. ఆపై మంత్రిని చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఎమ్మెల్సీ కావడంతో మంత్రి పదవి ఎప్పుడు ఇస్తారు అన్నది ప్రశ్న.మరోవైపు బిజెపికి ఒక మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చారు. సంఖ్యాబలం బట్టి తమకు మరో మంత్రి పదవి ఇవ్వాలని బిజెపి పట్టుబడుతోంది. బిజెపికి ఒకే ఒక మంత్రి పదవి కేటాయించారు. కానీ ఆ పార్టీ నుంచి దాదాపు 8 మంది గెలిచారు. సుజనా చౌదరి తో పాటు విష్ణుకుమార్ రాజు మంత్రి పదవి ఆశిస్తున్నారు. క్యాబినెట్ లో ఉన్నది ఒకే ఒక్క మంత్రి పదవి. అందుకే ఆ పదవి జనసేనకు ఇవ్వాలా? బిజెపికి ఇవ్వాలా? అనే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు.అయితే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలంటే తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలి. అయితే అది ఇప్పుడు ఇస్తారా? కొద్ది కొద్ది రోజులపాటు ఆగిన తర్వాత ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో ఉన్న మంత్రులు పదిమంది కొత్తగా గెలిచినవారే. రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అప్పట్లో సీనియర్లకు అవకాశం కల్పించి జూనియర్లకు పక్కన పెడతారని కూడా టాక్ నడుస్తోంది. అయితే అంతవరకు మంత్రి పదవి అందని ద్రాక్షగా ఉంటుందన్నది ఒకసారి కొత్త టాక్.నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన పదవీకాలం ఆరేళ్లు. అందుకే మంత్రివర్గ విస్తరణ వరకు ఆయనకు వెయిట్ చేయిస్తారని తెలుస్తోంది. అప్పట్లో 25 మంది మంత్రుల్లో సగానికి పైగా ఉద్వాసన చెబుతారని.. వారి బదులు సీనియర్లకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ లెక్కన నాగబాబు అప్పటివరకు ఆగాల్సిందేనని కూటమి వర్గాలు చెబుతున్నాయి. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

## లయోలకు అటానమస్ రద్దు...

**విజయవాడ :** విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను కృష్ణా యూనివర్శిటీ రద్దు చేసింది. కృష్ణా యూనివర్శిటీ నియమించిన కమిటీ విచారణలో పలు లోపాలను గుర్తించడంతో అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. లయోలా కాలేజీలో అకడమిక్, ఎగ్జామినేషన్స్, ఫైనాన్షియల్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలపై కృష్ణా యూనివర్శిటీ కొద్ది నెలల క్రితం విచారణకు ఆదేశించింది. కమిటీ దర్యాప్తులో పలు ఉల్లంఘనలు గుర్తించారు.యూజీసీ నియమనిబంధనలు ఉల్లంఘించినట్టు తేలడంతో ఆంధ్రా లయోలా కాలేజీ స్వతంత్ర హోదాను రద్దు చేసి కృష్ణా యూనివర్శిటీ అనుబంధ కళాశాలగా పరిగణించనున్నట్టు పేర్కొన్నారు.ఆంధ్రా లయోలా కాలేజీకి సంబంధించిన అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, కోర్సులు, ఫీజుల వివరాలు, పరీక్షలకు సంబంధించిన డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌లను పది రోజుల్లో యూనివర్శిటీకి అప్పగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన అఫిలియేటెడ్ కాలేజీలతో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు.విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేయడానికి యూజీసీ నియమ నిబంధనలు పాటించకపోవడం కారణంగా చెబుతున్నా అసలు కారణం మాత్రం కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించ పోవడంగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా లయోలా కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించాలంటూ స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందుకు కాలేజీ యాజమాన్యం నిరాకరిస్తోంది.ఈ వివాదంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నాలు కూడా చేసింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో కాకుండా ప్రైవేట్ కాలేజీ స్థలంలో వాకింగ్ కోసం పట్టుబడుతున్నారని లయోలా అభ్యంతరం తెలిపింది.నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 20.03.25 గురువారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులకు వర్తించదా..?

పాడుపడ్డ గృహంలా వ్యవసాయశాఖ కార్యాలయం

ఏఓ కు మాత్రమే కుర్చీ

ఇదీ కొండపి వ్యవసాయశాఖ కార్యాలయం దుస్థితి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 19)

వ్యవసాయం అనేది మనకు నిత్యం అన్నం పెట్టే రైతులకు అవసరమైనది. కాని అటువంటి శాఖలో మండల వ్యవసాయాధికారిగా పని చేస్తున్న ఏఓ తీరు చూస్తే విస్తుగొలపేలా ఉండడం కొండపిలో చూస్తాం. అసలు ఆ కార్యాలయం చూస్తే ఓ పాడుపడ్డ గృహం లా కనిపిస్తుందే తప్ప నిత్యం వచ్చే వందలాది మంది రైతులకు ఉపయోగపడే కార్యాలయంలా కనిపించదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాయి నుంచి శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అధికారం చేపట్టి 9 నెలలు కావస్తున్నా కొండపి వ్యవసాయశాఖ కార్యాలయాన్ని శుభ్రం చేసిన దాఖలాలు లేవు.... ఒక్క సారి ఆ కార్యాలయాన్ని ఫొటోలను చూస్తే ఉన్నతాధికారులకు స్పష్టమవుతుంది. కొండపి ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న ఈ వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోకి రావాలంటే అపరిశుభ్ర వాతావరణం, విష పురుగులతో ఆఫీస్ ప్రాంగణమంతా పిచ్చి మొక్కలు, చిల్లచెట్లతో ఎంగిలి ఆకులు, డిస్పోజబుల్ గ్లాసులతో నిండిపోయింది. మండలంలోని 19 పంచాయతీల రైతులు నిత్యం ఏదో ఒక అవసరం మీద వ్యవసాయ కార్యాలయానికి వస్తూ ఉంటారు. వ్యవసాయ కార్యాలయంలోకి కాలు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఇక నైనా అధికారులు స్పందించి వ్యవసాయ అధికారి చుట్టూ ఉన్న చెట్లు తొలగించవలసిందిగా రైతులు కోరుతున్నారు. మరో వింతేమిటంటే ఈ కార్యాలయంలో ఏఓ కూర్చునేందుకు మాత్రమే ఒకే ఒక్క కుర్చీ ఉంటుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతే రాజు....రైతు లేనిదే భూమి మీద

# బానిసత్వం నుంచి బాహ్య ప్రపంచంలోకి ఉపాధిని ఎరగా చూపిన యజమానులు

వెట్టి చాకిరీ చేయించుకున్న వైనం

కలెక్టర్ ఆదేశాలతో బాధితులకు విముక్తి

33 మందిని ఒంగోలు తీసుకువచ్చిన అధికారులు

జీవనోపాధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)



వారంతా రోజువారీ కూలీలు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఉపాధి కల్పిస్తామని ఆశ చూపారు కొందరు. అంతేకాదు... వారి అమాయకత్వాన్ని అదునుగా చేసుకొని బానిసత్వంలో బంధించారు. అయినవారికి, ఉన్న ఊరికి దూరంగా దీనస్థితిలో కాలం వెళ్లదీస్తున్న వారికి విముక్తి కల్పించారు జిల్లా అధికారులు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో తక్షణమే స్పందించి స్వేచ్ఛాయుత వాతావరణంలోనికి తీసుకువచ్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిస్తూ బుధవారం కలెక్టరేట్లోని తన చాంబరులో రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపట్నం మండలంలోని ఆలూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలు చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లారు. వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని, వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణి, బాలింతలతోనూ బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగారు. ఈ ఏడు కుటుంబాల్లోని మొత్తం 33 మందికి విముక్తి కల్పించి ఒంగోలు తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రిలీఫ్ సర్టిఫికెట్లతో పాటు స్వీట్లు, దుస్తులు, ఇతర వంట సరుకులను అందించారు. చట్ట ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించడంతో పాటు జీవనోపాధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాధితుల్లోని ఆసక్తి, అర్హతను బట్టి తగిన శిక్షణ కూడా ఇప్పించాలని నిర్దేశించారు. అమానవీయ స్థితిలో ఉన్న తమకు స్వేచ్ఛ కల్పించిన జిల్లా కలెక్టరుకు బాధితులు (తరువాయి 4లో...)

# ప్రకాశం జిల్లా అభివృద్ధిపై సమన్వయ సమావేశం

4

జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సమీక్ష

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి భూములపై ఎంక్వైరీ వేయాలి

మంత్రిని కోరిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)

ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించి బుధవారం జిల్లా ఇంచార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి సమన్వయమే కీలకం అని, అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ, అలాగే రానున్న వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గాలలో దేవాలయాల అభివృద్ధికి కి సంబంధించి సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి నిధుల విడుదల చేయాలని మంత్రిని కోరారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు.అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గాల వారీగా సమావేశం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. (తరువాయి 4లో...)





# సేవా గుణాన్ని చాటుకున్న ప్రకాశం పోలీసులు

సకాలంలో పదో తరగతి విద్యార్థినిని పరీక్షా కేంద్రానికి చేర్చిన పోలీసులు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 19)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి జిల్లా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగా బుధవారం మార్కాపురం పట్టణంలో 9 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న సమయంలో ఓ విద్యార్థిని మాత్రం గర్ల్స్ ప్రభుత్వ హైస్కూల్‌లో పరీక్ష రాయాల్సి ఉండగా పొరపాటున బాయ్స్ జడ్పీహెచ్ స్కూల్ పరీక్ష కేంద్రానికి వచ్చింది. అక్కడికి వచ్చి చెక్ చేసుకోగా పరీక్ష కేంద్రం ఇక్కడ కాదని తెలియడంతో కంగారు పడి పరుగులు పెట్టడంతో పరీక్షా కేంద్రం విధులు నిర్వహిస్తున్న మార్కాపురం ట్రాఫిక్ ఎస్సై అహరోను గమనించి, ఆ విద్యార్థిని తన వాహనంపై పరీక్ష కేంద్రానికి సమయానికి చేర్చి పరీక్ష రాసేలా చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థిని దించడంతో అక్కడున్న విద్యార్థులతోపాటు విద్యార్థులు ప్రత్యేక పోలీస్ టీమ్‌లు ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ, సకాలంలో స్పందించిన ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు. పరీక్ష రాసే (తరువాయి 4లో...)

# షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

# నాడు ప్రారంభించిన శిలాఫలకం తొలగింపు

ఎమ్మెల్యే పేరు చేర్చి నూతన శిలాఫలకం ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)

కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14 తేదీన జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహణ ఆవిష్కరణ శిలాఫలకం పై సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పేరు శిలాఫలకం పై ముద్రించనందుకు, దళిత నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లాలోని దళితులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, ఎమ్మెల్యే అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 14వ తేదీన షణ్ముఖ వెలుగు దినపత్రికలో "దళిత ఎమ్మెల్యేకు తీవ్ర అవమానం" శీర్షిక పేరుతో కథనం ప్రచురితమైంది. ఆ కథనం పై జిల్లా అధికారులు ప్రభుత్వ దళిత ఉద్యమ సంఘాల నాయకులను మందలించారు. జరిగిన తప్పును ఎట్టకేలకు గుర్తించిన దళిత ఉద్యోగ సంఘ నాయకులు బుధవారం తెల్లవారుజామున ఆ రోజున ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ పేరుతో ముద్రించిన నూతన శిలాఫలకాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. దీంతో దళితులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి దళిత ఎమ్మెల్యేకు జరిగిన అవమానాన్ని తెలియజేసి ఆ తప్పును సరిదిద్దుకునేలా కథనం ప్రచురించిన షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.


వెలుగు
దళిత ఎమ్మెల్యేకు తీవ్ర అవమానం






# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులకు వర్తించదా..?



జీవించే ప్రతి మనిషికి అన్నం దొరుకుతుంది. అటువంటి రైతులకు కనీసం కార్యాలయానికి వస్తే కూర్చునేందుకు కుర్చీ కూడ లేదంటే ఇక్కడి వ్యవసాయశాఖ అధికారి పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్యాలయాన్ని సందర్శించి వ్యవసాయ కార్యాలయం రైతులకు ఉపయోగపడేలా చేస్తారో లేదో వేచి చూద్దాం మరి....!!





# సేవా గుణాన్ని చాటుకున్న ప్రకాశం పోలీసులు






విద్యార్థులు ఎలాంటి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరఫునుండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

# బానిసత్వం నుంచి బాహ్య ప్రపంచంలోకి ఉపాధిని ఎరగా చూపిన యజమానులు




ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్.డీ.వో. లక్ష్మీ ప్రసన్న, డీ.ఎస్.వో. పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ డీ.ఎం. వరలక్ష్మి, తహసీల్దార్ మధు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్స్), శ్యామ్, పాషా, డేవిడ్ (ఐ.జె.ఎం.), ఇతర అధికారులు పాల్గొన్నారు.





# ప్రకాశం జిల్లా అభివృద్ధిపై సమన్వయ సమావేశం



**జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రధానంగా సమగ్ర ప్రణాళిక ఆధారంగా ప్రాజెక్టుల అమలు, అభివృద్ధి పనుల వేగవంతం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి భూములు అన్యాక్రాంతం అయ్యాయని, దీనిపై తక్షణమే ఎంక్వైరీ చేసి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని దేవాదాయ శాఖ మంత్రిని కోరారు. ఈ సమన్వయ సమావేశానికి జిల్లా మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , ముత్తుమల అశోక్‌రెడ్డి, దేవాదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, తదితరులు హాజరయ్యారు. జిల్లాలో ప్రగతి తీరును సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం పై సూచనలు అందించారు.

# శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీలో ఉద్యోగ మేళా విజయవంతం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలులోని శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సెలెక్ట్ ఐన అభ్యర్థులు చిన్న, పెద్ద కంపెనీ అని చూసుకోకుండా కొంత కాలం అనుభవం వచ్చేంత వరకు పని చేస్తుంటే అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. మరో అతిథిగా హాజరైన దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ యువతకు ప్రైవేట్ రంగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వ భరోసా మేలుకలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఎంప్లాయ్‌మెంట్ అధికారి టి భరద్వాజ్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలను పొందవచ్చని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ మాట్లాడుతూ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్షిణీ విద్యాసంస్థల ఛైర్మన్ జి రవికుమార్ మాట్లాడుతూ ఈ యొక్క జాబ్ మేళని మా ప్రాంగణంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీ అధ్యాపకులు, ఉద్యోగ మేళా నిర్వహణలో భాగమైన అధికారులు, ఏపీఎస్సీఎస్‌డీసీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 51 కంపెనీలు హాజరు కాగా 1615 మంది హాజరవ్వగా 506 మంది ఎంపికయ్యారని, 134 మందిని షార్ట్ లిస్ట్ చేశారు.



# కాపు కులం అంటే ఎందుకు వివక్ష..?

## ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకం ద్వారా లబ్ధి దారులకు అన్ని కులాల వారికి 21 నుండి 60ఏళ్ళ వయసు వారికి అర్హతగా నిర్ణయించి తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులస్తులకు 21 నుండి 50 ఏళ్ళ వయసు వరకు మాత్రమే ఎందుకు పరిమితం చేశారని కూటమి ప్రభుత్వాన్ని ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులాల వారికి మాత్రమే ఎందుకు ఈ విధంగా చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని కులాలకు ఉన్నట్టు మా తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులాలకు హక్కులు లేవా అన్నారు. ఈ విషయంపై తెలగ, బలిజ, కాపు, ఒంటరి కులాల తరఫున కొక్కిరాల సంజీవకుమార్ ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బీసీలు అందరూ ఆర్థికంగా ఎదగాలి

## కేసన శంకర్రావు






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 19)

మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వాణిజ్య ప్రతినిధుల రాష్ట్ర సదస్సు సి ఎస్ ఆర్ ఇన్ఫ్రా సువర్ణ గంధం ప్రాజెక్ట్ వెంచర్ చైర్మన్ సిహెచ్ రాజు ఆధ్వర్యంలో బుధవారం బీసీ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేసన శంకర్రావు మాట్లాడుతూ బీసీలందరం ఒకరికొకరం సహకరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, బీసీల ఆర్థిక అభివృద్ధికి , వ్యాపార అభివృద్ధికి బీసీ సంక్షేమ సంఘం తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తుందని తెలిపారు. అతి చిన్న వయసులో 80 ఎకరాలలో ఫార్మల్ అండ్ వెంచర్ ఏర్పాటు చేసి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పెట్టుబడుదారులకు మంచి లాభసాటిగా ఉండే విధంగా ఏర్పాటు చేసిన సిహెచ్ రాజును అభినందించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సోమరాజు , బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ ఆటలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)



విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో రెండో రోజు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహిస్తున్న ఆటల పోటీలు సందర్భంగా సహచర సభ్యులతో కలిసి బ్యాడ్మింటన్ ఆటలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా షటిల్ పోటీల్లో పాల్గొన్నారు.



# గేట్ 2025 (డేటా సైన్స్) ఆల్ ఇండియా

## మొదటి ర్యాంక్ సాధించిన సాదినేని నిఖిల్ చౌదరి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 19)

కందుకూరు పట్టణానికి చెందిన ప్రొఫెసర్ సాదినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరి గేట్-2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిఖిల్ చౌదరికి విద్యపై ఉన్న ఆసక్తితో దేశవ్యాప్తంగా లక్షల మంది పోటీదారులు అధిగమించి గేట్-2025 డేటా సైన్స్ విభాగంలో ఆల్ ఇండియాలో 1వ ర్యాంక్ సాధించటం అద్భుతమైన విషయమన్నారు. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 19)

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పొదిలి మండల ఏఓ జైనులాబ్దిన్ కోరారు. మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50% రాయితీ పై ఉన్నాయి అన్నారు. కావున వ్యవసాయ పనిముట్లకి కావలసిన పత్రాలను గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కంది కొనుగోలు కేంద్రాలని రైతులు వినియోగించుకోవాలన్నారు. కందులకు మద్దతు ధర బయట రూ.6,500 ఉండగా కొనుగోలు కేంద్రాల్లో కంది మద్దతు ధర రూ.7,550 ఉందన్నారు. కావున రైతులు అందరూ మాదాలవారిపాలెంలో ప్రారంభించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. కావున రైతులందరూ అక్కడ అమ్ముకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్, ఆ గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పునరావాస కాలనీలో పర్యటించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 19)

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్.విజయ జ్యోతి కుమారి పర్యటించారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీలోని రోడ్లు, విద్యుత్, గృహ మరియు నీటి వసతి మొదలగు మౌళిక సదుపాయాలు గురించి గ్రామస్తులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పెండింగ్ ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి మరియు ముస్లింలకు ఇళ్ల స్థలాలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల గురించి గ్రామస్తులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వరి, గ్రామ తెదేపా నేత కరిముల్లా, సర్పంచ్ నాగయ్య,మీరావలి,బడావలి,మేకల ఆదినారాయణ, బలరామిరెడ్డి, రామయ్య, మాధ్యూస్, ప్రసాద్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి పెద్దచెరువును సాగర్ జలాలతో నింపే పనులు ప్రారంభించాలి

## సిపియం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 19)

పొదిలి నగర పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చటానికి చేపట్టిన పొదిలి పెద్దచెరువును సాగర జలాలతో నింపే పనులను తిరిగి ప్రారంభించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పొదిలి నగరపంచాయితీలో సుమారు 40 వేల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. జిల్లా నడికూడలిగా ఉన్న పొదిలి వేగంగా పేరగపోయినా క్రమంగా విస్తరిస్తుంది. కొత్తకాలనీలు, ఉన్న కాలనీలు విస్తరణ జరుగుతుంది. 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసి నీటి పథకాలు పెరుగుతున్న జనాభాకి తాగు, వాడుక నీరు అందించెందుకు ఏ మాత్రం సరిపోవటం లేదు. ఫలితంగా పొదిలిలో ప్రజానీకం ప్రత్యేకించి పేదలు త్రాగు, వాడుకనీటి కోసం రాత్రులు నిద్ర మానుకొని, పగలు పనులు మానుకోని నీటికోసం ఎదురుచూడాల్సి వస్తుంది.రెండు కిలోమీటర్ల దూరం వెళ్ళి దర్శి రోడ్డులోని కుళాయి, ఆర్టిసి డిపో వద్ద ఉన్న కుళాయి, పంపు హౌస్ వద్ద ఉన్న కుళాయిల వద్దకు వెళ్ళి రిక్షాలలో, సైకిళ్ళపై తాగునీరు తెచ్చుకుంటున్నారు. నీరు తెచ్చుకోలేనివారు 20 రూపాయలు పెట్టి బబుల్ వాటర్ కొనుక్కొవాల్సి వస్తుంది. ప్రజలు, ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వకాలంలో 114కోట్లతో పొదిలి పెద్దచెరువుకు దర్శి వద్ద ఉన్న సాగర్ కాలువ నుండి నీటిని తరలించి ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేసేలా తాగునీటి పథకాన్ని రూపొందించి పరిపాలనా ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపారు.ఆమోదించకుండానే కాలయాపనతో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం వైసీపి ప్రభుత్వం పాత పధకాన్ని పక్కన పెట్టి 54 కోట్ల రూపాయలతో కొత్త పథకాన్ని ఆమోదించి 2024 ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించారు. కొత్తరెడ్డిపాలెం వద్ద ఉన్న సాగర్ కాలువ నుండి అండర్ గ్రౌండ్ పైపులైను ద్వారా పొదిలి పెద్దచెరువుకు సాగర్ జలాలను తరలించెందుకు రొడ్డు మీద పైపులువేసి కొంత దూరం కాలువతీసి పైపులు వేశారు.11కోట్ల రూపాయలు పనులు జరిగినా బిల్లులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ప్రజలను మోసం చేసెందుకు ఎన్నికల ముందు హడావుడిగా వైసిపీ పనులు ప్రారంభించి నిలిపివేశారని తమ ప్రభుత్వం వస్తే పొదిలి పెద్ద చెరువును సాగర్ జలాలతో నింపి తాగునీటి సమస్య పరిష్కరించటమే తమ మొదటి కర్తవ్యమని తెలుగుదేశం చెప్పింది. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతున్న పెద్దచెరువును సాగర్ జలాలతో నింపే పనులను తిరిగి ప్రారంభించనేలేదు.ఇటీవల రాష్ట్ర బడ్జెట్లోను తగిన నిధుల కేటాయింపు లేదు. మార్చి నెలలోనే త్రాగు, వాడుకనీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ముందున్న పరిస్థితి తలచుకొంటేనే నిద్రకూడ పట్టటంలేదని ప్రజలు ఆంధోళన చెందుతున్నారు.పొదిలిలో నీటి సమస్యతో ఇండ్లు ఖాళీచేసి వెళుతున్న స్థితి నెలకొన్నది. ఇంతటి తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్నప్పటికి గత 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలు ఎన్నికల ముందు హడావుడి చేయడం తదనంతరం ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పరిపాటిగా మారింది. ఫలితంగా పొదిలి ప్రజల దాహార్తి తీరటం



కలగానే మిగిలిపోతున్నది. పొదిలి ప్రజల దాహార్తి తీర్చటమే తమ ప్రధమ కర్తవ్యమని ప్రకటించిన తెలుగుదేశం తక్షణం నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభించా లన్నారు. వచ్చే వేసవి కాలం నాటికైనా పొదిలి పెద్దచెరువు నుండి త్రాగునీరు అందించేలా పనులు పూర్తిచేసెందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. అప్పటివరకు ఉన్న నీటిపథకం నిర్వహణాలోపాలును సరిచేసి అన్ని కాలనీలకు నీటిని అందించాలి. నీటిని అందించలేని ప్రాంతాలు, కాలనీలకు త్రాగు, వాడుకనీటిని ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేయాలి. ఈ పర్యటనలో సిపియం పొదిలి ప్రాంతీయకమిటి కన్వినర్ పి. బాలనర్సయ్య, నాయకులు ఎ శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, యన్ వెంకటేశ్వరెడ్డి, జి నరసింహరావులు పాల్గొన్నారు.

# ఒంగోలు తహశీల్దార్ పై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టండి

### వాట్సప్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం నాగేంద్ర

### నివేదిక తెప్పించాలని కలెక్టర్ ఆదేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ పర్టిక్యులర్స్ కలెక్టరేట్‌కు పంపకుండా బాధితుల్ని, క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీ చేయకుండా ప్రజల్ని వేధిస్తున్న ఒంగోలు తహసిల్దార్ వాసుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలెక్టర్ ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ చైర్మన్ తమీం అన్సారియాకు వాట్సప్ ద్వారా బుధవారం ఫిర్యాదు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇచ్చేందుకు కేసులకు సరిపడా నిధుల్ని ప్రభుత్వం ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఎప్పుడు నిధులిస్తే అప్పుడు బిల్స్ క్లియర్ చేసేందుకు తహసిల్దార్ ఆఫీసులనుంచి బాధితుల వివరాలు తెప్పించున్నారు. ఒక్క ఒంగోలు తహసిల్దార్ ఒక్కరే 3 ఎస్సీ ఎస్టీ కేసుల్లో వివరాలు పంపలేదు. నెల రోజుల నుంచి బాధితులు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా, తహసీల్దార్ వాసు కలెక్టరేట్‌కు బాధితుల వివరాలు పంపలేదు. ఈ క్రమంలో సోమవారం ప్రభుత్వం బాధితుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసింది. కలెక్టరేట్కు వివరాలు చేరిన బాధితుల ఎకౌంట్లో డబ్బులు జమయ్యాయి. ఒంగోలు తహసిల్దార్ వాసు కారణంగా మూడు ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ నిలిచిపోయింది. దీనికి తోడు సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్న క్యాస్ట్ సర్టిఫికెట్లను జారీ చేయడంలో తహసీల్దార్ తీవ్ర జాప్యం చేస్తున్నారు. బుధవారం ఉదయం క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీ చేయడం లేదని తెలియడంతో నాగేంద్ర తహసిల్దార్ ఆఫీసుకు వెళ్ళి క్యాస్ట్ సర్టిఫికేట్ల జారీలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని నిర్ధారించుకున్నారు. వెంటనే కలెక్టర్ కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసారు. విక్టిమైజేషన్. ఎట్ ది హాండ్స్ ఆఫ్ ఎ పబ్లిక్ సర్వెంట్ సెక్షన్ 3 (2)(7) ఎస్సీ ఎస్టీ యాక్టు కింద తహసిల్దార్ వాసుపై కేసు పెట్టాలని నాగేంద్ర ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చూసిన కలెక్టర్ తమిమ్ అన్సారియా వెంటనే స్పందించారు. రిలీఫ్ వివరాలు తప్పించాలని, క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీలో జాప్యం లేకుండా చూడాలని, తక్షణమే నివేదిక ఇవ్వాలని ఏఓ ను ఆదేశించారు.

# కే అగ్రహారం, కోటపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 19)

మండలంలోని కే. అగ్రహారం ,కోటపాడు గ్రామంలో బుధవారం రైతు సేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని, ప్రభుత్వం అందించే పథకాలకు అది తప్పనిసరి అని, అలాగే మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రం నందు సామాజిక తనిఖీకి ఈ పంట మసాయిదా జాబితాలు ప్రదర్శించారని రైతులు చూసుకొని అభ్యంతరాలు ఉన్న ఎడల రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. తైవాన్ స్ప్రేయర్లు, సింక్లర్, డ్రిప్ పరికరాలు సబ్సిడీ పై ప్రభుత్వం అందిస్తుందని అవసరమైన రైతులు రైతుసేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఈ సుధీర్ కుమార్, వ్యవసాయ సహాయకులు మధు, మస్తాన్, గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

# 24 నుంచి కంది విత్తనాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

### కొండపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

### సీఈఓ ఎన్ పవన్ కుమార్

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 19)

మండలంలోని పెట్లూరు గ్రామంలో ఉన్న రామాలయం వీధిలోని రామచంద్రరావు గోడౌన్‌లో ఈ నెల 24వ తేదీ అనగా సోమవారం నుంచి ఎ. పి. మార్క్ ఫెడ్ , నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర పై కంది పంట పండించిన రైతులు దగ్గర నుంచి విత్తనాల కొనుగోలు చేయడం జరుగుతుందని కొండపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎన్ పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కొండపి మండల వ్యవసాయ అధికారి డి. విజయ కుమార్ హాజర అవ్వడం జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం వారు కంది విత్తనాలకు కనీస మద్దతు ధర రూ.7,550 గా నిర్ణయించడం జరిగిందని, దీని కోసం రైతులు తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి వారి యొక్క పొలం పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా తమ వివరములు నమోదు చేసుకోవాలని, ఈ విధంగా నమోదు పూర్తి చేసుకున్న రైతుల దగ్గర నుంచి నేరుగా కంది విత్తనములు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుంది అని తెలిపారు. కందులు అమ్ముకునే రైతులు తేమ శాతం 12%, మట్టి పదార్థాలు 2%, ఇతర పంట గింజలు 3%, విరిగిన గింజలు 4% వంటి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ లక్ష్మీనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జల జీవన్ మిషన్ కింద రూ.149 కోట్లు మంజూరు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 19)**

జలజీవన్ మిషన్ క్రింద జిల్లాకు 149 కోట్ల రూపాయ లతో 337 పనులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, తాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని త్రాగునీటి పథకాలను మరమ్మత్తులు చేపడ్డానికి గుంటూరు ప్రకాశం జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి ఎంత విడుదల చేశారు అనే విషయాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి పథకాలకు బోర్ల మరమ్మత్తులకు గ్రామ స్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరు అయ్యాయిఅనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మరమ్మతులకు గురైన అంగన్ వాడి కేంద్రాలలో టాయిలెట్లను మరమ్మత్తులు చేపట్టడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో మురుగునీటి కాలువల నిర్మాణా లకు గ్రామ పంచాయ తీకి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో 6 బీచ్ లు ఉన్నాయని వాటి వద్ద 10బయో టాయిలెట్స్ ను ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతి అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంపీడీఓ లు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ప్రతినెల మెడికల్ మెడికల్ అధికారులు వాటర్ టెస్టింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మనోబలానికి మచ్చుతునక సునీతా విలియమ్స్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)**

తొమ్మిది రోజుల ప్రయాణం కోసమని వెళ్ళి, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండి నేడు అవనికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ మహిళా లోకానికి స్ఫూర్తి అంటూ ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళాభ్యుదయ సమితి, న ర సం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుణ పైవిధంగా స్పందించారు. మహిళా శక్తిని లోకానికి చాటిన ఈ సంఘటన ప్రపంచ మహిళలందరికీ గర్వకారణమని ఆమె అన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ సముద్ర ఉపరితలం మీద భూమికి చేరుకున్న ఆమెను అభినందించడానికా అన్నట్లుగా చుట్టూ పదుల సంఖ్యలో చేరుకున్న డాల్ఫిన్ లను సోషల్ మీడియాలో చూడటం సంతోషం కలిగించిన దృశ్యంగా ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె ఆగమనాన్ని స్వాగతించి అందరూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మారేపల్లి సూర్యకుమారి, నాళం నరసమ్మ, బీరం అరుణ, గుంటూరు శ్రీదేవి, మలాన్ భాను, సిహెచ్ కనకదుర్గ, పి నాగేంద్రమ్మ, మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# సింగంపల్లి శ్రీహరి సేవలు చిరస్మరణీయం

### – మున్సిపల్ చైర్మన్ గఫార్ – రోగులకు పండ్లు పంపిణీ





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 19)**

దివంగత సింగంపల్లి శ్రీహరి సేవలు చిరస్మరణీయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం గానుగుపెంట కరణం, పంచాయతీ కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసిన సింగంపల్లి శ్రీహరి నిత్యం ప్రజల్లో ఉండేవాడని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా నిజాయితీగా పని చేసిన వ్యక్తి శ్రీహరి రావు అని కనిగిరి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఐ వి నారాయణ అన్నారు. 23వ వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. 23 సంవత్సరాలు అయినప్పటికీ సింగంపల్లి శ్రీహరి జ్ఞాపకాలు గుర్తుపెట్టుకోవడం మరిచిపోనిది అని కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల మల్లికార్జున రావు అన్నారు. సింగంపల్లి శ్రీహరి రావు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి శ్రీహరి రావు, కుటుంబ సభ్యులు సింగంపల్లి లక్ష్మీ నరసమ్మ , కుమారులు సింగంపల్లి రమణారావు , రాంప్రసాద్, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, హనుమంతరావు,సాధు చలపతిరావు, ధూళిపాళ్ల వివేకానంద, చీమలమర్రి సురేష్, ఉమాకాంత్, హిందూ శర్మ, వినుపాముల శివ, రవి పాజర్ల, బచ్చలి రఘు, పొనుగోటి ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సురభి పవన్, టిడిపి నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోనా దానయ్య , ప్రజా హక్కుల వేదిక బత్తుల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పెట్రోలియం, సోలార్ కంపెనీలకు భూములిచ్చే ప్రసక్తే లేదు

### మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 19)**

మండలం పరిధిలోని కరేడు గ్రామంలో భారత్ పెట్రోలియం సంస్థకు, సోలార్ కంపెనీలకు మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని బుధవారం గ్రామ దేవత అయిన పోలేరమ్మ అమ్మవారికి టెంకాయలు కొట్టి మా గ్రామాన్ని మా భూములను కాపాడాలని పూజలు నిర్వహించారు కరేడు గ్రామ రైతులు. ఈ కార్యక్రమానికి కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు పాల్గొని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నాటకీయంగా రైతుల భూములను అరకొర నష్టపరిహారం చెల్లించి భూములు కాజేయటానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి కందుకూరు బహిరంగ సభలో రైతులు భూములు ఇచ్చి సహకరించాలని ప్రకటించటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని, రైతులు ముందుగా మేల్కొని పోరాటానికి సిద్ధం కావాలని శ్రీనివాసులు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ పరిశ్రమలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గోప్యంగా ఉంచటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా ఎట్టి పరిస్థితులలో భూములు ఇచ్చే ప్రసక్తే లేదని శ్రీనివాసులు అన్నారు. పరిశ్రమలను ఎక్కడ ఏర్పాటు అనే ప్రభుత్వ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. చెన్నై పాలెం నుండి కారేడు మన్నేరు వరకు సుమారు పదహారువేల ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతుందని ప్రచారం ఉన్నందున ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి నిర్ణయం ఉంటే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంకాల రామసుబ్బారెడ్డి, చేజర్ల వెంకటరెడ్డి, కరేడు మాజీ సర్పంచ్ సుబ్బారావు, దారా శ్రీనివాసులు ,కొల్లి కోటయ్య ,బిట్రగుంట కిష్టయ్య, ఆ సోది హరిబాబు ,ఆళ్ల సుబ్బారెడ్డి ,కస్మూర్తి సుబ్బారావు ,వాక రాజశేఖర్ రెడ్డి, బాపట్ల వెంకయ్య ,మిడసల రమణయ్య, నాలం కోటయ్య ,మధ్యలో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కొన్నేళ్ల తర్వాత సాగర్ జలాలు రాక

### సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలు





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 19)**

హనుమంతునిపాడు మండలంలోని వీర రామాపురం గ్రామంలో కొన్నేళ్లుగా సాగర్ జలాలు రావటం లేదు. తొలుత చుట్టపు చూపుగా వచ్చాయి. అరకొరగా నీరు అందించారు. అడిగితే ఎత్తు ప్రదేశానికి నీరు ఎక్కటం లేదని 45కుటుంబాలు ఉన్న దళిత పేటకు కనీసం ఒక కుళాయి కూడా పెట్టలేదు గాని కాకమ్మ కబుర్లు చెప్పి కాల యాపన చేశారు.అంతలోనే పైపులు పగిలిపోగా సంవత్సరాలు గడిచినా పట్టించుకున్న నాథుడు లేడు. గ్రామంలో ఫ్లోరిన్ వాటర్ వలన ఎంతో మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నా సారులు (అధికారులు, ప్రజాప్రతినిధులు) మారినా మా తీ రు మారలేదనీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కొండెపోగు రాబర్ట్(రోబో) ఆవేదన వ్యక్తం చేశారు. సారూ మాకు రాదా సాగర్ నీరు అని అడగటానికి కూడా అడిగి ప్రయోజనం లేదని ఆశలు అడుగంటిపోయి నప్పుడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, శ్రీ రాజ శ్యామలాంబ ఓంకారేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజా కార్యక్రమం నిర్వహించుటకు వీర రామాపురం గ్రామం సందర్శించారు. ఆ సమయంలో ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే పనుల పునర్నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి గారు పర్యవేక్షణలో పనులు త్వరితగతిన పూర్తి చేసి కొన్ని సంవత్సరాల తర్వాత ఈ రోజు సాగర్ జలాలు వీర రామాపురం గ్రామంలోకి వచ్చాయని ప్రజలు తెలిపారు. దళిత పేటలో నుండి సాగర్ జలాల పైపు లైన్ పోతున్నప్పటికి వారికి సాగర్ జలాల కుళాయి ఒక్కటి కూడా లేక పోవటం బాధాకరమని ప్రజా సంకల్ప వేదిక సమాచార హక్కు చట్ట విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గోన.నాగయ్య తెలిపారు. త్వరలో దళిత పేటలో సాగర్ జలాలకు కుళాయి ఏర్పాటు చేయాలని దళితులు కోరారు. ఏది ఏమైనా వీర రామాపురం గ్రామంలోకి సాగర్ నీరు వచ్చినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నా విన్నపం మన్నించి నా మనవి ఆలకించి సాగర్ జలాలు రావటానికి కారణమైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి, హనుమంతునిపాడు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కణమర్లపూడి వెంకట నారాయణ, వీర రామాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉప్పుటూరి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకుడు పెంచికల రామ కృష్ణలకు మా హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నానని కొండేపోగు రాబర్ట్, గ్రామస్తులు తెలిపారు.

# ఘనంగా ఇంటూరి అవినాష్ జన్మదిన వేడుకలు








**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 19)**

కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు అవినాష్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు పట్టణం వెంకట నారాయణ బజార్‌లోని అన్నా క్యాంటీన్ వద్ద పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేక్ కటింగ్ చేసి ఇంటూరి అవినాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి అవినాష్ పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్లో మూడు పుట్లా , కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయంను నెల్లూరు జిల్లా టెలికం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి, రాజ్యలక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ మున్నా చుండూరి శ్రీనివాసరావు, గుమ్మా శివ, కోట కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్ మరి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే గిరిజనుల అభివృద్ధి

## ప్రతి చెంచు గూడెంలలో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

**గిరిజనులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు**





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 19)**

యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గిరిజనులకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే చెంచులకు న్యాయం జరుగుతుందని, వైసీపీ హయాంలో ఐదేళ్లుగా ఐటీడీఏను గాలికి వదిలేశారని, ప్రతి గిరిజనులకు చంద్రబాబు ప్రభుత్వంలో మేలు జరిగేలా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే గిరిజన గూడెలలో మంత్రి గొట్టిపాటి చొరవతో వెలుగులు నింపామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు ఎలక్ట్రిక్ టూల్ కిట్లు, గిరిజనులందరికి పౌష్టికాహార కిట్లు అందజేశారు. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓ వెంకట శివ ప్రసాద్, ఏపీవో సురేష్ కుమార్, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు మండల కన్వీనర్ చేకూరి సుబ్బయ్య, చిట్యాల వెంగల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ మంత్రు నాయక్, వేగినాటి శ్రీను, కాకర్ల కోటయ్య, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.





# గాయత్రి కళాశాల బస్సు దగ్ధం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 19)**

మండలంలోని చెరువుకొమ్మిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో విద్యార్థుల బస్సు దగ్ధమైంది. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం కందుకూరు గాయత్రి డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు సకాలంలో పరీక్షలు రాసేందుకు గాయత్రి కళాశాల యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించింది. విద్యార్థులు పరీక్ష రాసిన వెంటనే తిరిగి చెరువుకొమ్మిపాలెం ఉన్నత పాఠశాల వద్ద ఉంచుతారు. అనుకోకుండా బుధవారం మధ్యాహ్నం ఆగి ఉన్న బస్సులో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది బస్సు దగ్ధమైంది. స్థానికులు బస్సులో మంటలు చెలరేగటంతో అది చూసిన కొంతమంది మంటలు కొంతమేరకు అదుపు చేశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. అదృష్టం శాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణాష్టం గాని, గాయాలు గాని జరగలేదు. బస్సు డ్రైవర్ మాట్లాడుతూ బస్సుకు ఉన్న బ్యాటరీ ఎండలకు బాగా వేడెక్కి మంటలు చెలరేగి ఉంటాయని తెలిపారు.





# ఉపాధ్యాయులు లైంగికదాడులకు పాల్పడడం విచారకరం

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)**

కనిగిరిలో జరిగిన సంఘటన పై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తీవ్రంగా స్పందించారు. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో జిల్లా కలెక్టర్ బంగారు బాల్యం ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అన్ని శాఖలను ఏకతాటిపై నడిపిస్తూ ఉన్న సందర్భంలో కొంతమంది ఉపాధ్యాయులు బాలల భద్రత,బాలల సంరక్షణకు విఘాతం కలిగించటం, లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడడం విచారకరమన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవడం కోసం ప్రతి పాఠశాలలో సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పరిరక్షణ కమిషన్ ఇటువంటి వారి పై శాఖపరమైన చర్యలతో పాటు పరమైన చర్యలు తీసుకుంటామని కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పేర్కొన్నారు. విద్యశాఖతో పాటు పోలీసు, ఐసీడీఎస్, డీసీపీయు కలిసి దర్యాప్తు చేపట్టి ఇంకా ఎంతమంది బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించారు లైంగిక వేధింపులకు గురి చేసాడు అనే విషయాన్ని పరిశీలించి సమగ్ర నివేదికను రెండు రోజుల్లోనే రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు సమర్పించాలని అన్ని శాఖలను కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ఆదేశించారు. చదువు నేర్పించాల్సిన గురువులే పిల్లల పట్ల అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడడం తీవ్రమైన చర్యగా భావించి దీని పై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేశల అప్పారావు రాష్ట్రవ్యాప్తంగా తగు చర్యలు తీసుకోనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి స్కూల్లో ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, జువనైల్ జస్టిస్ ఆక్ట్ (రక్షణ సంరక్షణ) అమలు చేయాలని కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. అదే విధంగా పొక్సో చట్టం ప్రకారం పిల్లలకు బ్యాడ్ టచ్ – గుడ్ టచ్ గురించి తెలియజేస్తూ ఒక స్నేహపూరితమైన ఉపాధ్యాయురాలను ప్రతి తరగతిలో ఉండవలసినదిగా ఆదేశించారు. పిల్లలకు తగిన కౌన్సిలింగ్, తల్లిదండ్రులతో ఉపాధ్యాయులకు ఒక మీటింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. జిల్లాలో గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్లో బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యాశాఖను ఆదేశిస్తూ పోలీస్, ఐసిడిఎస్ సమన్వయంతో డిసిపియు ద్వారా పిల్లలకు తగిన రక్షణ సంరక్షణ కల్పించాలని ఆమె ఆదేశించారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమిద్దాం

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)**

భూస్వామ్య కుటుంబంలో పుట్టి, ఆ భూస్వాముల దురాగతాలపై తుపాకీ నెక్కుపెట్టి, పటేల్ పట్వారీల దారుణాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు మల్లు స్వరాజ్యం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. మాజీ ఎమ్మెల్యే, మహిళా ఉద్యమ నేత, తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మహిళలు సనాతన సాంప్రదాయాలకు కట్టుబడి ఇంటి నుంచి బయటకు రాలేని స్థితిలో ఆయుధాలు పట్టి, సాయుధ పోరాటంలో నిలిచిన వీరమాత మల్లు స్వరాజ్యం అని అన్నారు. 500 ఎకరాలు భూములు కలిగిన పెద్ద భూస్వామ్య కుటుంబంలో పుట్టిన స్వరాజ్యం గ్రామీణ పేదలు, రైతు కూలీల హక్కుల కోసం 13 ఏళ్ల వయసులోనే సాయుధ పోరాటంలో నిలిచారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆ వీర తెలంగాణ విప్లవ పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కాయని తెలిపారు. వెట్టిచాకిరి నిర్మూలించాలని జరిగిన ఉద్యమాలకు నాయకత్వం వహించడమే కాక, నీ బానిసను దొర, నీ కాలు మొక్కుతా అంటూ బ్రతికే అణగారిన ప్రజల చేతులకు ఆయుధాలు పట్టించి సాయుధ పోరులో నిలబెట్టిన సాహస నారి మల్లు స్వరాజ్యం అన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు బి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ స్వరాజ్యం మాటే తుపాకీ తూటా అని అన్నారు. స్వరాజ్యం రైతు కూలీ ఉద్యమాలే కాక ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్లో మహిళా ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. తుపాకీని పట్టి గుర్రంపై స్వారీ చేస్తూ అవకాశం ఇస్తే మహిళలు అన్నింటి ముందుంటారని స్వరాజ్యం నిరూపించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, మహిళలను అణిచిపెట్టే పితృస్వామ్య భావజాలంపై ఉద్యమించిన స్వరాజ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘకాలం మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ఆమె స్ఫూర్తితో ఉద్యమాలు సాగిద్దామని అన్నారు. ముందుగా స్వరాజ్యం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు వై అంజనీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి గోవిందమ్మ, కె రాణి, పి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# కేసులలో సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయాలి

## నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలు, భూ అక్రమ కేసుల పై సిట్ టీంతో సమీక్ష సమావేశం

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)**

జిల్లాలో నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు, భూ అక్రమ, ఫోర్జరీకి సంబంధించిన 109 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు, చార్టిషీటు దాఖలు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, కేసుల సంబంధిత డాక్యుమెంట్స్, సీ.డీ ఫైల్స్ పలిశీలించి కేసుల సత్వర చేధింపునకు, పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు , మెళుకువలను తెలిపారు. ఒకే ప్రాంతానికి చెందిన పలు కేసులను ఇతర పోలీస్ అధికారులకు కేటాయిం చారు. ఈ కేసుల్లో నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియో గించాలని సిట్ అధికారులకు సూచించారు.



నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు, రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలని, ఇళ్ల స్థలాలు, ప్లాట్లు మరియు భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతం చేసి నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని, పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్ , సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

# ప్రజల కోసం సేవ చేసే వారు రియల్ హీరోస్

### ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 19)**

స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్ సిటీలో శిల్పా కళావేదిక నందు జరిగిన కార్యక్రమంలో ప్రజలకు సేవ చేసినందుకు, సంస్థకు సేవ చేసినందుకు ప్రపంచ ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,ఎస్ ఈ ఐ ఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి కరాటే మాస్టర్ రాజేష్ ఖన్నాలు గౌరవంగా స్పదన సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజల కోసం సేవా చేసే వారు రియల్ హీరోస్ అని అన్నారు. సమాజంలో సేవ చేసే ప్రతి ఒక్కరిని గౌరవించుకోవలసిన బాధ్యత మనం దరి మీద ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమా లకు గాను పురస్కారం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో ఉండాలని కోరారు. అవార్డు గ్రహీతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మార్చి 19)**

మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం చలివేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీపీ మేడమ్ జయరామి రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముంద్రు సుబ్బారావు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వ మద్దతు ధర రైతుకు అందజేయాలి

## కందుల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 19)**

మండలంలోని చిమట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద కందులు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం సందర్శించారు. రైతుల వద్ద నుండి కందుల కొనుగోలు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర రైతుకు అందజేయాలని కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులంతా ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్ కి రూ.7550 కి కందులను అమ్ముకోవాలని తెలియజేశారు. కందుల కొనుగోలుకు ముందుగా వ్యవసాయ శాఖ సిబ్బంది వద్ద సీఎం యాప్ నందు కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించాలని తెలియజేశారు. కొనుగోలు చేసే కందులలో తేమశాతం 12%, మట్టి పదార్థాలు 2%, కల్తీ గింజలు 3%, దెబ్బతిన్న గింజలు 3%, పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన గింజలు 4%, పూర్తిగా తయారు కాని ముడత గింజలు 3%, పురుగు పట్టిన గింజలు 4% తదితర నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న కందులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన కందుల రైతులకు ఆన్లైన్ పద్ధతి ద్వారా సరుకు గోడౌన్ కు చేరిన తర్వాత రైతు బ్యాంకు ఖాతాకు నేరుగా చెల్లింపులు చేయండం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయశాఖ సిబ్బంది, సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, మార్చి 19)**

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ కలిసి బుధవారం స్థానిక ఎంపీడీఓ బి.శ్రీనివాసులకి కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం 13 రకాల సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలతో పాటు ఇంటి పన్ను, కుళాయి పన్నులు వసూలు చేయడంలో కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరవుతున్నామన్నారు. ప్రభుత్వం ఇంకా 26 రకాల పనులు చేయాలని,ఒత్తిడి చేయడం వల్ల విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు మానసికంగా, శరీరకంగా అలసిపోతున్నామన్నారు. సెలవు దినాలలో కూడా పనులు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. వినపత్రం ఇచ్చిన వారిలో మోహన రావు,పెద్దిరాజు,శ్రీను,విజయలక్ష్మి, కుమారి, రేవతి, హర్ష, దిలీప్, సుబ్బారావు,రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓటుపై అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్ఛార్జి, మార్చి 19)**

కొండపి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండేపి నియోజకవర్గ రెవెన్యూ అధికారులు, బిఎల్వోలతో ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్ కుమార్ ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకి అర్హులు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటుకి అప్లై చేసుకోవాల్సిందిగా ఆర్ కుమార్ తెలిపారు. ఓటర్ కార్డులో ఏమైనా తప్పులు ఒప్పులు ఉండే చేర్పులు మార్పులు చనిపోయిన వారి పేర్లు ఓటర్ లిస్టులో తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, బిఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు, మద్రిపూడి ,ఎమ్మార్వోలు, రెవిన్యూ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# వాహనదారులకు జరిమానా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 19)**

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 12 మందిని బుధవారం స్పెషల్ జేఎస్సీఎం మెజిస్ట్రేట్ వీఎస్ రామారావు వద్ద హాజరు పరిచారు. వారిలో 11 మంది వాహనదారులకు రూ.31,000 జరిమానా, ఒక్క వాహనదారుడికి రూ.5,000 జరిమానా, 2 రోజులు బెయిలు లేని జైలు శిక్షను విధించారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు సూచించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com